**2వ పాఠం** **జూలై 4-10**

# సిలువను గూర్చిన సువార్త

**సబ్బాతు మధ్యాహ్నము** **జూలై 4**

**ఈ వారమునకు చదువ వలసిన వచనములు : 1కొరింథి 1:17-31; కొలస్సి 1:20; 1పేతురు 2:24; అ.కార్యములు 13:16-47; 1కొరింథి 2:1-5).**

**కంఠతవచనం : "సిలువను గూర్చిన వార్త నశించుచున్న వారికి వెఱ్ఱితనముగాని రక్షింపబడుచున్న మనకు దేవుని శక్తి" (1కొరింథి 1:18).**

ఒక అన్యమతస్థుడైన సిసిరో, గుర్తింపు పొందిన రోమా గ్రంథకర్త మరియు గొప్ప ఉపన్యాసకుడు. అతడు రోమా ప్రజలతో మాట్లాడుతూ ఎవరైనా సిలువ మీద మరణించవలసి వస్తే అది చాలా హేయమైన మరణముగా భావించాలి గనుక, రోమా ప్రజలు సిలువను గూర్చి ఆలోచించకూడదని చెప్పెను. యేసు జన్మించుటకు అర్ధ శతాబ్దము పూర్వమే సిసిరో మరణించినప్పటికి అతడు బ్రతికి యుండగా సిలువ మరణమును గూర్చి చెప్పిన హేయ భావము రోమా ప్రజలలో నిలిచిపోయింది.

పైన పేర్కొనబడిన భావమునకు, సిలువ మరణమును గూర్చి ఈ విధముగా వ్రాసెను. సిలువను గూర్చిన వార్త.. మనకు దేవుని శక్తి (1కొరింథి 1:18) సిలువ దేవునితో మానవుని సమాధానపరచుచున్నదని పౌలు చెప్పెను. (ఎఫెసి 2:16; కొలస్స 1:20) తనను తాను తగ్గించుకునే యేసు యొక్క స్వభావమునకు చిహ్నాముగా సిలువ ఉన్నది (ఫిలిప్పి 2:8). మన పాపములకు చెల్లించవలసిన ఋణము సిలువ మీద చెల్లించబడెను (కొలస్స 2:14).

కొరింథులో ఉన్న సమస్యలకు పౌలు యొక్క జవాబు సిలువ. ఒక ప్రధానమైన అంశము పౌలును ఆందోళనకు గురి చేస్తుందని తెలుసుకొనుటకు మీరు 1కొరింథీయులకు వ్రాసిన పత్రిక యొక్క లోతులలోనికి వెళ్ళనవసరము లేదు. అక్కడ సంఘములో ఉన్న బేదాభిప్రాయముల వలన సభ్యులు వేర్వేరు గుంపులుగా ఏర్పడియున్నారు. కొరింథు సంఘమునకు పౌలు శుభము (1కొరింథి 1:1–3) దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించిన వెంటనే (1కొరింథి 1:4–9) ఆందోళన చెందినవాడై ఈ మొదటి అంశమును గూర్చి వారితో మాట్లాడెను (1కొరింథి 1:10–17) కొరింథులో ఉన్న ఆ సమస్యను ఇతర అంశాలకు జవాబుగా పౌలు సిలువను గూర్చిన శక్తివంతమైన వర్తమానమును ఈ వారము పాఠములో చదువుకొనబోవుచున్నాము.

– జూలై 11, సబ్బాతు దినమున ఈ వారమునకు ఏర్పాటు చేయబడిన సబ్బాతు బడి పాఠమును చదువుటకు సిద్దపడుడి.

**ఆదివారం** **జూలై 5**

## సిలువను గూర్చిన సువార్త

సిలువను గూర్చిన సువార్త మనకు దేవుని శక్తియైయున్నదని పౌలు బోధించాడు "యేసుక్రీస్తును అనగా సిలువ వేయబడిన క్రీస్తు పౌలు యొక్క బోధనలోని ప్రధానాంశము అని తెలుసుకొనుటలో ఆశ్చర్యము లేదు" (1కొరింథి 2:2).

**1కొరింథి 1:17-31 చదువుడి. పౌలు ఇక్కడ ఏ ముఖ్య విషయాన్ని ప్రకటించుచున్నాడు.**

1కొరింథి 1:18-31లో పౌలు మానవుల జ్ఞానమునకును, దైవిక జ్ఞానమునకును మధ్యనున్న బేధమును చర్చించుచున్నాడు. మానవుని యొక్క చెడుతనమును, దేవుని యొక్క గొప్పతనమును చూపగలిగే శక్తి సిలువకున్నది. 1కొరింథి పత్రికలోని ఈ విభాగమును 1కొరింథి 1:17లో వివరణము రూపములో పరిచయము చేయబడెను. క్రీస్తు యొక్క సిలువకున్న శక్తి వ్యర్ధము కాకూడదు గనుక (1కొరింథి 1:17) మనము బోధించే విషయాలలో కూడా సిలువను గూర్చిన సువార్తయే కేంద్రబిందువుగా ఉండాలి (1కొరింథి 2:2).

బాప్తిస్మమిచ్చుటకు కాదు గాని సిలువ సువార్తను ప్రకటించుట కొరకే పంపబడితినని పౌలు చెబుతున్నాడు. ఈ వివరణములో రెండు ప్రాముఖ్యమైన విషయాలను పరిశీలించాలి. మొదటిది "పంపబడెను" అనే క్రియాపదము గ్రీకు భాషలో 'అపొస్టల్లో" అని ఉన్నది. అనగా 'అపొస్తలుడు' అనే మూల పదమునకు సమానముగా అది వాడుకలోనికి వచ్చినది. ఆ విధముగా అపొస్తలుడుగా సువార్తను ప్రకటించుటయే తన ప్రాధమిక కర్తవ్యముగా పౌలు గుర్తించెను. రెండవది బాప్తిస్మమిచ్చుటకు నేను పంపబడలేదని పౌలు చెప్పిన మాటలలో బాప్తిస్మమనునది అతి ప్రాముఖ్యమైనది కాదని లేక సువార్త బోధకున్నంత ప్రాధాన్యత బాప్తిస్మమునకు లేదని దాని అర్ధము కాదు. యేసును వ్యతిరేకించినవారు, ఇప్పుడు బాప్తిస్మమిచ్చుచున్నారనే విషయములో అప్పటికే యేసు లోనికి బాప్తిస్మము పొందినవారు సమస్యగా చర్చించుచున్నందున అటువంటి వారిని పౌలు గద్దించెను.

"వాక్చాతుర్యము లేకుండా" (1కొరింథి 1:17) అనగా వాగ్ధాటిగల ప్రసంగాలు చేయుట మంచిది కాదనే భావమును పౌలు ఇక్కడ వ్యక్తపరచుట లేదు. సిలువను గూర్చిన సువార్తను మానవ జ్ఞానము చీకటిలోనికి నడిపించకూడదనునది పౌలు చెప్పే విషయము. వాక్చాతుర్యము లేకుండా అనే పద జాలము గ్రీకో రోమను వాక్పటిమకు సంబంధించిన అలంకార శాస్త్రము సూచించుచున్నది. ఏథెన్సు నగరములో పౌలు బోధించునపుడు తర్కశాస్త్రమును, విజ్ఞాన శాస్త్రమును, తత్వశాస్త్రమును ఉపయోగించాడు. అయితే ఆ పద్దతిని అనుసరించుట ద్వారా ఆశించినంత ఫలితములు రాలేదు. అందుచేత శ్రద్దలేనితనము, తటస్థముగా ఉండుట అనే లక్షణాలు కలిగిన కొరింథీయుల మధ్య సువార్తను

ప్రకటించేటప్పుడు వారు శ్రద్ధగా వినుటకు వీలుగా పౌలు తాను బోధించే విధానమును మార్చుకొనుటకు నిశ్చయించుకొనెను. విస్తరించి వాదించుట, చర్చించుట వంటి పదములు మాని కొరింథీయుల మధ్య సిలువ వేయబడిన క్రీస్తును తప్ప వేరొక విషయమును గూర్చి ప్రస్తావనకు తీసుకొని రాకూడదని నిశ్చయించుకొనెను" –ఎలెన్ జి వైట్ అపొ.కార్యములు పుట 244.

**విస్తారమైన వాదనలు సిలువను గూర్చిన సువార్తను ఏవిధముగా చీకటిలోనికి నడిపించును. శాస్త్రములు ఉపయోగించకుండా సిలువ సువార్తను ప్రకటించినపుడు ఎక్కువ ఫలితములు వచ్చెను. ఈ లోక జ్ఞానము సువార్తకు సహాయపడుతుందా?**

**సోమవారం** **జూలై 6**

## నశించుచున్న వారికి వెఱ్ఱితనము

దైవ సంబంధమైన జ్ఞానమునకు, మానవుని వెఱ్ఱితనమునకు మధ్య ఉన్న బేధమును చూపుచూ పౌలు ఈవిధముగా చెప్పెను. "సిలువను గూర్చిన వార్త నశించుచున్న వారికి వెఱ్ఱితనము" (1కొరింథి 1:18) వెఱ్ఱితనము లేక తెలివి తక్కువ తనము అనే లక్షణమును గూర్చి కొరింథీ 1:18–31లో 6సార్లు పేర్కొనబడింది. 1కొరింథీ 1:18 పేర్కొనబడినది ఆరవసారి.

**1కొరింథి 1:20,21, 23, 25 మరియు 27 చదువుడి. వెఱ్ఱితనమును గూర్చి చేయబడిన ఈ సూచనలనుండి సిలువను గూర్చిన వార్త నశించుచున్న వారికి వెఱ్ఱితనమని పౌలు చెప్పిన విషయాన్ని అర్ధము చేసుకొనుటకు ఈ వాక్యాలెట్లు సహాయపడగలవు?**

1కొరింథి 1:18లోని వెఱ్ఱితనము అనే పదముకు గ్రీకు భాషలో మోరియా అనే పదము వాడబడెను. "మోరియా" అనే పదము నూతన నిబంధనంతటిలో కేవలము 5సార్లు (1కొరింథి 1:18,21,23; 1కొరింథి 2:14; 1కొరింథి 3:19) ఇదే మాట మరియు దీనికి సంబంధించిన మాటలు నూతన నిబంధనలో అనేకమార్లు పేర్కొనడం జరిగింది. పౌలు వ్రాసిన పత్రికలలోనే సుమారు వాటిలో సగం సార్లు వ్రాయబడెను.

1కొరింథి 1:18,23 పౌలు మాట్లాడిన వెఱ్ఱితనము తెలివితేటలు లేకపోవుటకు సంబంధించిన దానికన్నా దుర్నీతి చెడు నడత విషయాలను తెలుసుకొనలేకపోవడం మరియు దేవునికి వ్యతిరేకముగా తిరుగుబాటు చేయుటకు సంబంధించినదై యుండెను. దీనిని బట్టి 1కొరింథి అంతటిలో పౌలు ఎందుకు అన్ని ఎక్కువసార్లు ఈ అంశమును గూర్చి మాట్లాడెనో ఇది వివరించుచున్నది.

కొరింథు పట్టణములో పౌలు యొక్క పరిస్థితిని గూర్చి ఆలోచించుడి. ఆ పట్టణములో ఉన్న జ్ఞాన వివేకములు సంస్కృతికి సంబంధించిన కుతంత్రము ఉన్నత స్థితిలో ఉండుట వలన ఆ ప్రాంతమంతయు గర్విష్టులతో నిండియుండెను. అటువంటి పట్టణములో పౌలు

గలిలయ ప్రాంతానికి చెందిన యేసును గూర్చి మాట్లాడుచుండెను. ఆ యేసును రోమీయులు సిలువ వేయగా ఆయన మరణించి మృతులలో నుండి తిరిగి లేచెను. ఇదంతయు ఆ ప్రజల యొక్క పాపములు మరియు లోక పాపములను పరిహరించు నిమిత్తము ఆయన చేసెను. ఈ బోధనలను విన్న ప్రజలు నిజముగా ఈ మనుష్యుడు బోధించుచున్న విషయాలను నమ్మవచ్చునా? ఎవరిని ఇతడు మోసము చేయాలని చూస్తున్నాడు? అని వారికున్న జ్ఞానమును బట్టి తత్వశాస్త్రమును బట్టి పరిశీలించి ఇదంతా పిచ్చి ప్రేలాపన మూర్ఖత్వమని చురుకైన విద్యావంతులైన కొరింథీయులెవరు ఇట్టి బోధనలను అంగీకరించరని తిరస్కరించెను.

అన్యమతస్థులకు పౌలు బోధనలు వెఱ్ఱితనమనిపించినను, యూదులకు మాత్రము సిలువను గూర్చిన వార్త వారికి మిక్కిలి చెడ్డదిగా భావించిరి. మెస్సియా కొరకు ఎదురు చూస్తున్న యూదులకు ఆ మెస్సియా అనువాడు రోమీయుల చేత సిలువ వేయబడుటయా? అని ఒప్పుకొనలేదు. యూదుల దృష్టిలో మెస్సియా అనువాడు రోమీయులను కూలద్రోసేవాడై యుంటాడు గాని వారి చేత సిలువ వేయబడుట ఏమిటని జీర్ణించుకోలేకపోయారు.

ఆ విధముగా ఆరంభము నుండి సిలువను గూర్చిన వార్తను ప్రచురించేటపుడు కొరింథులో ఆయనకు వ్యతిరేకత ఎదురైనా ఆత్మలను సంపాదించే విషయములో యూదులు, అన్యమతస్థులు సువర్తమానమును కొరింథులో అంగీకరించిరి. ఇక్కడ వర్తమానము ప్రకటించుటయా? అని మనము అనుకోవచ్చు.

ఎట్టి వ్యతిరేకత ఉన్నా అక్కడకు వెళ్ళి సువార్తను ప్రకటించాలి. దేవునికి తన ప్రజలున్నారు. వారు సత్యమును అంగీకరిస్తారు. ఆ ప్రదేశాలు కొరింథు కన్నా ఘోరము.

**మంగళవారం** **జూలై 7**

## రక్షింపబడియున్న వారికి అది శక్తియైయున్నది

1కొరింథీ 1:18లోని వర్తమానము చాలా స్పష్టముగా వున్నది. సిలువను చూసే విధానమును బట్టి దాని యొక్క భావము ఆధారపడి ఉంటుంది. దేవునికి వ్యతిరేకముగా తిరుగుబాటు చేసే వారికి సిలువను గూర్చిన వార్త వెఱ్ఱితనముగా ఉంటుంది. అయితే రక్షింపబడియున్న వారికి సిలువ శక్తియైయున్నది.

**కొలొస్స 1:20 మరియు 1పేతురు 2:24 చదువుడి. సిలువ మీద యేసు మన కొరకు ఏమి చేసెను?**

మనము ముందుగానే గమనించినట్లు సువార్తను ప్రకటించేటపుడు "క్రీస్తు యొక్క సిలువ వ్యర్థము కాకుండునట్లు వాక్చాతుర్యములేకుండా సువార్త ప్రకటింపవలెను" (1కొరింథి 1:17) దీని ప్రకారము వెఱ్ఱితనమునకు వ్యతిరేకముగా మానవుని జ్ఞానము కాదు గాని అది దేవుని శక్తియై యున్నదనే విషయమును సుళువుగా అర్థము చేసుకొనుటకు వీలవుతుంది (1కొరింథి 1:18). సిలువమానవ జ్ఞానమునకు విరుద్ధమైనందున, మానవ జ్ఞానముగా నిజముగా ఎంత వెఱ్ఱితనమైనదో అనే విషయాన్ని సిలువ వెల్లడి చేయుచుండెను.

1కొరింథీ 1:18 వచనమున గ్రీకు భాషలో పరిశీలించినట్లయితే "నశించుచున్న వారు వారి క్రియల యొక్క ఫలములను పొందుకొనుచున్నారు అనే భావమును కలుగజేయుచున్నది. ఇదే వాక్యమును ఈవిధముగా కూడా చదువుకొనవచ్చును" "ఎవరికైతే సిలువను గూర్చిన వర్తమానము వెఱ్ఱితనముగా అనిపిస్తుందో అటువంటి వారు వారిని వారే నాశనము చేసుకొనుచున్నారు. గ్రీకు క్రియా పదమైన "అపొల్లిమి" నాశనమైపోవుట" అనగా నాశనము చేసుకొనుట అనే భావము కూడా ఉన్నది (యోహాను 10:10) వాస్తవానికి "అపొల్లిమి" అనే గ్రీకు పదమును నాశనము చేయును" అని 1కొరింథీ 1:19లో తర్జుమా చేయబడెను.

ఇక్కడ ఏమి సంభవించుచున్నది? నశించుచున్న ప్రజలను గురించి 18వ వాక్యములో పేర్కొనిన విషయము యెషయా 29:14లో కూడా పేర్కొనబడినట్లు పౌలు 1కొరింథీ 1:19లో చర్చించెను. గర్వముచేత నరులు తమను తాము నాశనము చేసుకొందురు అనే విషయాన్ని 19వ వచనములో దేవుడే వారి నాశనము వెనుక ఉన్నాడని తెలియజేయుచున్నది. ఇక్కడ గర్వము చేత నరులు తమను తామే నాశనము చేసుకొందురని చెబుతూ దేవుడే నిజముగా వారిని నాశనము చేయుననే భావము కనిపించుచున్నది.

"నశించుచున్నవారు" అనే పదజాలమునకు వ్యతిరేకముగా "రక్షింపబడుచున్న మనకు" (1కొరింథీ 1:18) అనే మాటలు మనకు దేవుని మూలముగానే రక్షణ కలుగుననే భావమును సూచించుచున్నది తప్ప మనంతట మనము రక్షించుకొనలేమనే అర్థము అందులో ఇమిడియున్నది. ఎవరైనా ఒకరు తనను తాను నాశనము చేసుకొనగలడు గాని రక్షించుకొనలేడు. రక్షణ అనునది పాపులకు ఒక కృపావరముగా అనుగ్రహింపబడుచున్నది. ఇదే విషయము చాలా స్పష్టముగా 1కొరింథీ 1:21లో పేర్కొనబడెను. ఎందరైతే దేవుని నమ్ముదురో వారిని దేవుడే రక్షించును. క్రీస్తు యొక్క సిలువ ద్వారా మానవ జాతికి దేవుడనుగ్రహించిన దానిని తిరస్కరించుట వెఱ్ఱితనమని బైబిలు పేర్కొనుచున్నది (1కొరింథీ 1:30)

**"ఏలయనగా పాపము వలన వచ్చు జీతము మరణము అయితే "దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తు యేసునందుండు నిత్యజీవము" (రోమా 6:23). ఈ విషయాన్ని ఏవిధముగా 1కొరింథీ 1:18,19లో తిరిగి చెప్పుచున్నాడు.**

**బుధవారం** **జూలై 8**

## మెస్సీయా సిలువ వేయబడెను

"యూదులు సూచక క్రియలు చేయుమని అడుగుచున్నారు. గ్రీసు దేశస్థులు జ్ఞానము వెదకుచున్నారు" (1కొరింథీ 1:22) అని పౌలు వ్రాయుచున్నాడు. మెస్సీయా సిలువ వేయబడవలెను అనెడి దేవుని ఉద్దేశము యూదులకు అంగీకారమైన గురుతు కాదు. సిలువ

వేయబడిన మెస్సియా కొరకు యూదులు కనిపెట్టుట లేదు. అదే విధముగా గ్రీకు దేశస్తులు కూడా అటువంటి జ్ఞానమును వెదకుట లేదు. మెస్సియా సిలువ వేయబడవలెను అనే భావము ఏ ఒక్కరికి ఆమోదయోగ్యముగా లేదు.

వాస్తవానికి యేసు సిలువ వేయబడవలసి యున్నది అనే భావమునకు శిష్యులు ఏవిధముగా స్పందించారో బైబిలు వివరించుచున్నది. (మార్కు 8:31,32; మార్కు 9:30–32 మరియు మార్కు 10:32–34 చదువుడి) ఆవిధముగా యేసు సిలువ వేయబడుట అనే విషయమును యూదులు ఏమాత్రము అంగీకరించలేదు. ముందుగా చెప్పబడినట్లు యూదుల దృష్టిలో వారు ఎదురు చూచుచున్నటువంటి మెస్సియా రోమా రాజ్యమును ఓడించే ఇహలోక సంబంధమైన సైన్యాధిపతియై యుంటాడని ఎదురు చూచిరి. అయితే ఎదురుచూచినట్లు సంభవించలేదు.

అనేక శతాబ్దముల నుండి క్రైస్తవుల విశ్వాసమునకు సిలువ ఒక గురుతుగా ఉన్నది. మొదటి శతాబ్దములో సిలువ వేయబడిన దేవుని గూర్చి తలంచడమంటే అది ఎంత వెఱ్ఱితనముగా పరిగణించారో 21 శతాబ్దపు క్రైస్తవులు అర్ధము చేసుకొనుట అంత తేలికైన విషయము కాదు.

అయితే అది ఖండితమైన ఒక బాధాకరమైన వర్తమానమైనందున దానిని లోతుగా అధ్యయనము చేయుటకు యోగ్యమైనది. రక్షణ ప్రణాళికను పరిపూర్ణముగా పూర్తి చేయుటకు దేవుడు ఎంత దూరమైనా వెళ్ళుటకు ఆయన ఇష్టపడుచున్నాడని విశ్వమంతటికి తెలియపర్చే విధముగా సిలువ వేయబడిన మెస్సియా యొక్క చిత్తరువు విశదపర్చుచున్నది. సిలువ యొక్క భావము మరియు సిలువ మీద ప్రభువు మరణించుట అనే విషయము భూమిమీద ఉన్న పాపులమైన మనకు ఆశ్చర్యకరముగా సంతృప్తినిస్తుంది. పరలోకములో ప్రభువైన యేసును ఎరిగి ఆరాధించుచున్న పాప రహితులైన జీవులు ఏవిధముగా వారి భావమును వ్యక్తపరిచారో ఊహించుడి.

**అపొ.కా. 13:16–47 ముఖ్యముగా 26,38,47 వచనాలు చూడుడి. సిలువ యొక్క భావమును గూర్చి ఈ వాక్యాలు ఏమి బోధిస్తున్నవి?**

సువార్తను ప్రకటించమని క్రీస్తు తనను పంపెనని పౌలు చెప్పాడు. అందుచేత సిలువ వేయబడిన మెస్సియాను గూర్చిన వర్తమానమును పౌలు బోధించుచుండెను (1కొరింథి 1:23) ఈ భావాలను మరల 1 కొరింథి 2:1–5లో పేర్కొనెను. క్రీస్తు అప్పగించిన పనికి పౌలు తన విశ్వాస్యతను కనుపర్చెను. సువార్తను ప్రకటించేటపుడు పౌలు వాక్చాతుర్యముతో గాని జ్ఞానాతిశయముతో గాని పనిచేయలేదు (1కొరింథి 2:1) అయితే పౌలు "సిలువ వేయబడిన యేసుక్రీస్తును మాత్రమే ప్రకటించెను (1కొరింథి 2:2). పౌలు మాట్లాడినను, వర్తమానము ప్రకటించినను "జ్ఞానయుక్తమైన తియ్యని మాటలను వినియోగింపక పరిశు ద్ధాత్మయు, దేవుని శక్తియు కనపరచు దృష్టాంతములనే వినియోగించితిని" అని చెప్పెను

(1కొరింథీ 2:4) ఎందువలనంటే మనుష్యుల జ్ఞానము దేవుని శక్తికి విరుద్ధముగా ఉంటుంది (2కొరింథీ 2:5). గనుక పౌలు మనుష్యుల గారడి మాటలను తన సువార్త పరిచర్యలో ఉపయోగించలేదు.

**యూదులు, గ్రీకు దేశస్తులు సిలువ వేయబడిన మెస్సీయ్యాను గూర్చి ఊహించుకొనలేదు. దీనిని బట్టి మనము ఊహించే విధముగా దేవుడెల్లపుడు పనిచేయడు అనే విషయములో ఇవి మనకేమి బోధిస్తుంది. దీనిని జాగ్రత్తగా ఎందుకు మనము అర్థం చేసుకొనాలి?**

**గురువారం** **జూలై 9**

## క్రీస్తు దేవుని శక్తియు మరియు జ్ఞానమునైయున్నాడు

1కొరింథీ 1:19,20,30,31లో పౌలు మాట్లాడుచు దేవుని జ్ఞానము, మానవుని జ్ఞానానికి మధ్య నమ్మశక్యము కాని విధముగా ఎంత బేధము కలిగియున్నదో మరియు ఒకదాని నుండి వేరొకటి ఎంత వేరుగా ఉన్నదో వివరించెను. ఇక్కడ గమనించినచో పౌలు జ్ఞానమును తిరస్కరించుట లేదు గాని దేవుని విజ్ఞానముతో మానవుని జ్ఞానము పోటీపడుటకు, ప్రయత్నించడాన్ని త్రోసి వేయుచున్నాడు. మనుష్యుని వారి పాపములనుండి విమోచించుటకు మానవ జ్ఞానము అసమర్ధమైనది. దేవుని జ్ఞానమైయున్న క్రీస్తు మాత్రమే ఈ కార్యమును నెరవేర్చగలడు. ఈ క్రింది పట్టికను పరిశీలించుడి.

| | | |
|---|---|---|
| రక్షింపబడుచున్న మనకు | సిలువను గూర్చి వార్త దేవుని శక్తి | 1కొరింథీ 1:18 |
| అయితే పిలువబడినవారికే | క్రీస్తు దేవుని శక్తియై యుండెను | 1కొరింథీ 1:24 |

1కొరింథీ 1:18 మరియు 1కొరింథీ 1:24లో అనగా ఈ రెండు వాక్యములు కూడా క్రీస్తుకు ప్రజలను వారి పాపములనుండి రక్షించే శక్తి కలిగియున్నందున క్రీస్తు దేవుని శక్తియైయున్నాడని తెలియజేయుచున్నవి. “నిజముగా దేవుని ఎరుగనట్టి వారికి సువార్త ప్రకటనయను వెఱ్ఱితనము చేత సువార్తను నమ్ముువారిని రక్షించుట దేవుని దయాపూర్వక సంకల్పమాయెను” (1కొరింథీ 1:21), ఈ సందర్భముగా పేర్కొనబడిన పదజాలము అనగా “రక్షింపబడుచున్న మనకు” (1కొరింథీ 1:18) “నమ్ముువారిని” (1కొరింథీ 1:21) మరియు పిలువబడిన వారికి (1కొరింథీ 1:24) ఇవన్నియు కూడా విశ్వాసము ద్వారా రక్షింపబడిన అనుభవములో జీవించుచున్న ప్రజలకు సంబంధించిన మాటల సముదాయమునకు చెందినవే. “క్రీస్తును గూర్చిన సువార్తను నమ్ము ప్రతివానికి రక్షణ కలుగజేయుటకు దేవుని శక్తియైయున్నది” (రోమా 1:16).

క్రీస్తు దేవుని శక్తి మాత్రమే కాదు గాని ఆయన దేవుని జ్ఞానమైయున్నాడు. అనగా

మానవ జ్ఞానమైతే తీవ్రమైన సమస్యను పరిష్కరించుటకు శక్తి హీనముగా ఉన్నదో, ఆ తీవ్రమైన పాపపు సమస్యను ఆయన ద్వారా (క్రీస్తు ద్వారా) దేవుడు ఎదుర్కొని దానిని తీర్చెను. "ఈ లోక జ్ఞానము దేవునిని ఎరుగకుండెను" (1కొరింథి 1:21) క్రీస్తు ద్వారా రక్షణకు సంబంధించిన జ్ఞానము మనకు కలుగుచున్నది. (2తిమోతి 3:15).

**1కొరింథి 1:24-29 చదువుడి. ఈ వాక్యములలో కనిపించే కొన్ని మాటలను అనగా వెఱ్ఱితనము; బలహీనమైన శక్తి మరియు జ్ఞానమును గమనించుడి. ఇక్కడ పౌలు చెప్పుచున్న విషయమేమిటి?**

1కొరింథి 1:24-29 చదివేటపుడు వెఱ్ఱితనము మరియు బలహీనత వంటి పదములను గమనించుడి. ఇక్కడ విషయమేమంటే సిలువ వర్తమానము మానవ జ్ఞానమునకు వెఱ్ఱితనముగాను బలహీనతకు గుర్తుగాను ఉండెను. అయితే "దేవుని వెఱ్ఱితనము మనుష్య జ్ఞానముకంటె జ్ఞానము గలది. దేవుని బలహీనత మనుష్యుల బలముకంటె బలమైనది" (1కొరింథి 1:25) దీని అర్థము దేవుడు బలహీనుడు కాదు గాని ఆయన శక్తి, జ్ఞానము మానవునికి సంబంధించిన విషయములోనైనను ఎంతో మించినదని ఈ వాక్యము వెల్లడించుచున్నది.

**"సహోదరులారా, మిమ్మును పిలిచిన పిలుపును చూడుడి. మీలో లోకరీతిని జ్ఞానులైనను, ఘనులైనను గొప్ప వంశము వారైనను అనేకులు పిలువబడలేదు" (1కొరింథి 1:26). ఈ వాక్యములో ఉన్న వర్తమానము ఏమిటి? ధ్యానించుడి.**

**శుక్రవారం** **జూలై 10**

## అదనపు అధ్యయనము

ఎలెన్ జి వైట్ యుగాభిలాషము నుండి "కల్వరి" పుటలు 741-757 చదువుడి.

ఈ నవీన కాలములో జీవించుచున్న కోట్లాదిమంది మనస్సులలో కల్వరి సిలువను గూర్చి ఎన్నో పవిత్రమైన జ్ఞాపకములతో నిండియున్నవి. సిలువ వేయబడిన దృశ్యములతో పవిత్రమైన అనుబంధములు ఏర్పడినవి. అయితే పౌలు జీవించిన కాలములో సిలువ అనగా అసహ్యామైన మరియు భయముతో కూడిన అపజయమునకు సూచనగా పరిగణింపబడింది. సిలువ మరణించిన ఒక మనుష్యుని మానవ జాతికి రక్షకుడుగా పరిగణించి బలపర్చడము అనే విషయమును వినుటకు హాస్యాస్పదముగా ఉండుటయే గాక ఎంతో వ్యతిరేకత కూడా ఎదురైనది.

"కొరింథులో ఉన్న యూదులు మరియు గ్రీసు దేశస్తులు తన వర్తమానమును ఎటువంటి వ్యతిరేక భావముతో చూస్తారో పౌలుకు తెలుసు. ఆయన ప్రకటించుచున్న వర్తమానమును వినే వారిలో ఉన్న యూదులకు ఎంత కోపము వస్తుందో కూడా పౌలుకు తెలుసు. అదే సమయములో గ్రీసు దేశస్థులు ఆ వర్తమానము విని అది అసందర్భమైన

అవివేకముతో కూడినదని భావించిరి. మానవ జాతి రక్షణ నిమిత్తమై ఒక జాతికి చెందిన ప్రజలు ఉన్నతమైన వారుగా ప్రోత్సహించుటకు సిలువ దోహదపడుతుందనే బోధన బహు హేయమైనదిగా పరిగణింపబడెను. బలహీనమైన మనస్తత్వము కలిగినవారు బోధించే బోధ ఇది అని ప్రజలు అనుకునేవారు.

అయితే పౌలుకు మాత్రము సిలువ ఒక ఉన్నతమైన విలువ కలిగిన అంశముగా మిగిలెను. సిలువ వేయబడిన నజరేయుని వెంబడించిన వారిని హింసలకు గురి చేసి చెరసాలలో బంధించిన నాటి నుండి సిలువయందు దేవునిని మహిమపర్చుట పౌలు ఎన్నడూ మానలేదు. ఆ సమయములో క్రీస్తు యొక్క మరణములో దేవుని యొక్క ప్రేమ పౌలుకు బయలుపర్చబడెను. అటు తరువాత పౌలు యొక్క జీవితములో గొప్ప మార్పు సంభవించుట వలన అతని తలంపులు సువార్త పరిచర్య యొక్క ప్రణాళికలు, తన లక్ష్యములు, పరలోకముతో ఐక్యపర్చబడినవి. తన ఏకైక కుమారుని బలిగా అర్పించి తన ప్రేమను చాటుకున్న తండ్రియైన దేవునిని ఒక పాపి స్వయముగా చూచినపుడు కలుగు మార్పును తన వ్యక్తిగత అనుభవముగా పొందిన ఆ దైవిక ప్రభావమునకు తనకు తాను అర్పించుకొనుట ద్వారా హృదయములో కలిగిన మార్పును బట్టి అప్పటినుండి తన జీవితమునకు క్రీస్తే సమస్తమైయుండెను" –ఎలెన్ జి వైట్, అపొ.కా. పుటలు 245,246.

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

1. గెత్సెమనే అనే తోటలో యేసు ఈ విధముగా ప్రార్థించెను (మత్తయి 26:39). కొంత దూరము వెళ్ళి సాగిలపడి నా తండ్రీ సాధ్యమైతే ఈ గిన్నె నా యొద్ద నుండి తొలగిపోనిమ్ము. అయినను నా యిష్ట ప్రకారము కాదు. నీ చిత్త ప్రకారమే కానిమ్మని ప్రార్థించెను. ఎంతో విలువైన యేసు సిలువ మీద చెల్లించిన విషయమును గూర్చి ఈ ప్రార్థన ఏమి చెప్పుచున్నది?
2. "దేవుని వెఱ్ఱితనము మనుష్య జ్ఞానముకంటే జ్ఞానము గలది" (1కొరింథి 1:25) అని పౌలు చెప్పాడు. ఏయే విధాలుగా దేవుని జ్ఞానము, మనుష్య జ్ఞానముకంటే విభిన్నము?
3. సిలువ వేయబడిన క్రీస్తును గూర్చిన వర్తమానము యూదులకు ఆటంకమైనదిగాను గ్రీసు దేశస్థులకు వెఱ్ఱితనముగానున్నది. నేడు మనము బోధించె బైబిలు సంబంధమైన ఏ అంశములు నవీన సమాజము వెఱ్ఱితనముగా భావిస్తున్నారు? ఎందువలన?
4. ప్రకృతి సంబంధియైన మనిషి దేవుని ఆత్మ విషయాలు అంగీకరింపడు (1కొరింథి 2:14) అని పౌలు చెప్పాడు. ఇట్టి పరిస్థితులో హృదయాలను తట్టేవిధముగా మనము క్రీస్తును గూర్చి ఏవిధంగా బోధించగలము? లేక ఏవిధముగా మన క్రియలను చూపించగలము?

❋✶❋